Regd No. N. 45 / M. 3813

ప్రతి సోమ, గురువారముల వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౬ సంచిక ౭౫

గోలకొండపత్రిక

విడిపత్రిక ఒక అణా

హైదరాబాదు దక్కన్
శా. శ. ౧౮౬౩
వృషసం॥ర
మాఘ బ॥ ౧
సోమవారము
౧-౫-౧౩౫౧ ఫ.

జపానీయ నౌకలపై తీవ్రములైన దెబ్బలు

ఈస్టిండీసు దీవులవద్ద డచ్చి, అమెరికను నౌకల చర్యలు

మలయాలో యుద్ధము

జనవరి ౨౨వ తారీకున ౨౫వ తారీకున వచ్చిన యుద్ధవార్తలలో మలయాయందు బ్రిటిషుసేనలు ...

స్థానిక వార్తలు

శ్రీవనపర్తి సంస్థానాధీశురాలు సరళాదేవి గారు హైదరాబాదు సీతారాంబాగులోని శ్రీమదుభయవేదాంత వర్ధనీ సంస్కృత పాఠశాలకు తమసంస్థానమునుండి సంవత్సరం ౧౬౫౦ రూప్యములు ఇటులే-

శ్రీమునగాల సంస్థానం రాజాగారగు మహారాజ శ్రీ నాయని వేంకటరంగారావుగారును తమసంస్థానమునుండి సం ౧౬౦౦ రూప్యములు వార్షికమొసగించి తమకుగల సంస్కృత విద్యాభిమానములు వెల్లడించిరి.

... ...

అఖిలభారత ముస్లిం విద్యామహాసభ హైదరాబాదులో ...

భారతస్వాతంత్ర్య దినోత్సవము

కాంగ్రెసు అధ్యక్షుని ప్రబోధము

జనవరి ౨౬వ తేది సాయంకాలము కలకత్తాలో మహమ్మదలీ పార్కులో మౌలానా అబ్దుల్ కలాం ఆజాదుగారి అధ్యక్షత క్రింద స్వాతంత్ర్యదినోత్సవ సభ జరిగినది, ఆ సభలో మౌలానాగారిట్లు ఉపన్యసించిరి:-

"ఇండియాలో సంపూర్ణ స్వరాజ్యము స్థాపన చేయుటయే కాంగ్రెసు వారి ముఖ్యోద్దేశము ..."

పార్వర్డ్ బ్లాకు ప్రధానకార్యదర్శి అరెస్టు

అఖిలభారత పార్వర్డుబ్లాకు ప్రధానకార్యదర్శి యగు హెచ్. వి. కామత్ గారు జనవరి ...

ఆదిలాబాదుయందు ప్లాట్లు హర్రాజు

ఆదిలాబాదు తన సారవంతమైన భూములవలన ధాన్యము ప్రతి పండించి వ్యాపారము మరియు కారుకానాల వలన దినదినాభివృద్ధి నొందుచున్నది.

ప్రభుత్వమువారు రైల్వేలైనుకూడా దాదాపు పూర్తిచేసినారు. విమానముల స్టేషనుకూడా ఏర్పాటుఅయినది, బరారు మరియు మధ్యరాష్ట్రముల మధ్య రాకపోకల సౌకర్యమునకై ఒకవంతెనకూడా కట్టడము పూర్తిఅయినది. ఇట్టి సౌకర్యములు మరియు వ్యాపార కారణమున ఇటీవలనే జిల్లా కేంద్రము ఆసిఫాబాదునుండి మార్పుచేయబడినది, ఇక్కడి పురాలంకారము మరియు జిల్లాలోని సంస్కరణములకును ప్రభుత్వ టౌనుప్లానర్ ఆయన వహాల్వీ పయ్యాజుద్దీన్ సాహెబుగారి సూచనలననుసరించి ఉన్నతస్థాయిలో జరుగుచున్న నీటిసౌకర్యము డ్రైనేజులకు సంబంధించిన ఏర్పాట్లు ఇంచుమించు పూర్తిఅయినది. ఎలక్ట్రికు వెలతురు గురించి ఆలోచింపబడుచున్నది- గంజుకార్ఖానాలు, వివిధదుకాణములు మరియు నివాసగృహములకొరకై మంచి ప్రదేశములో విశాలమైన ప్లాట్లు ఏర్పాటు చేయబడెనవి, 8 ఇస్పందార్ 1351 ఫసలీకి (సరియైన 9 ఫిబ్రవరి 1942 ఈస్వీ, 23 మొహర్రం 1361) సోమవారం ఆదిలాబాదునందు అవ్వల్ తాలూక్దారుగారి సముఖములో ఈ ప్లాట్లు వేలము వేయబడును. సవిస్తరవివరములకు వేలముషరతులను వేలము నిబంధనలను డిప్యూటీ కలెక్టర్ (మున్సిపల్ ప్లానింగ్) ద్వారము కూడా ఏర్పాటు చేయబడును (వ్రాసి) తెలుసుకొనవచ్చును.

షా అల్లాఖాన్
మోహతెమిమ్ డెవలప్మెంటు

గోలకొండ పత్రిక

వృషనామ సం॥ర మాఘ బ॥ ౧ సోమవారము

మతవర్గాల సంధి

హిందూస్థానములో హిందూ ముస్లిం మతవర్గాల సమస్య విచిత్ర రూపములను దాల్చుచు వచ్చినది. దానికితగిన దోహదముకూడా కలుగుచూవచ్చినది. ముస్లిం లీగువారు ముస్లిములు ప్రత్యేకజాతి అనుసిద్ధాంతమును ప్రచారముచేయుచున్నారు. ముస్లిములకు శాసనసభలోను రాజ్యాంగ వ్యవస్థలోను ప్రత్యేకస్థానములు కావలెననియు ప్రత్యేకస్థానాలు సంఖ్యను బట్టికాక సంఖ్యకంటే మూడంతలు నాల్గంతలు హెచ్చుగానే కావలెననికోరుచున్నారు. పాకిస్తాన్ కావలెనని పట్టుబట్టినారు. హైదరాబాదు రాష్ట్రములో కూడా ఇంచుమించు ఇదేసిద్ధాంతము ఇత్తెహాదుల్ ముస్లిమీన్ నాయకులు ప్రచారము చేయుచున్నారు. పైగా మనవారు ఒకకొత్త సిద్ధాంతాన్ని హెచ్చుగా లేవదీసినారు. అది అనల్ మలిక్ సిద్ధాంతము. ఎప్పుడునూట్లాడినా సరే మేము ౬౦౦ ఏండ్లనుండి యీదక్కను దేశాన్ని పాలించిన పాలకవర్గంవారము సుమా అనిజ్ఞాపకం చేయుచుందురు. మమ్ము సంఖ్యనుబట్టి గుణించవద్దు, మమ్ము తూకంచేయండి, అని యీ అనల్ మలిక్ సిద్ధాంతములో ఒకమొక్క టిమాత్రంగా ఏర్పాటైంది. మనప్రభుత్వమువారు ప్రసాదించిన నూత్న రాజ్యాంగశాసనములో శాసనసభలోను మునిసిపాలిటీలలోను, నలహాబోర్డులలో, తుదకు గ్రామపంచాయతి బోర్డులలోను మనల్మానులు సరావరిసగము సంఖ్య సభ్యులుండునట్లుగా శాసించినారు. అనగా వారిసంఖ్యకన్న అయిదంతల హెచ్చు ప్రాతినిధ్యమును వారికి ప్రసాదించినారు. మమ్ము సంఖ్యనుబట్టి గుణించవద్దు మమ్ముతూకంచేయండి అన్న సిద్ధాంతమున కిది క్రియా రూపకమగు సాధన.

బ్రిటిషిండియాలో కాంగ్రెసువారు ముస్లిములను తృప్తిపరచుటకై వారితో మొదటినుండియు బేరమాడుచూవచ్చిరి. లక్నో కాంగ్రెసు సమావేశములో లక్నో సంధి (Lucknow Pact) ఏర్పడెను. అప్పుడు ముస్లిములకు వారిసంఖ్యకంటే మించిన ప్రాతినిధ్యమును ఇచ్చుటకు కాంగ్రెసువారొప్పుకొనిరి. అటుతర్వాత ౧౯౩౫ నాటి బ్రిటిషిండియా రాజ్యాంగశాసనము కావింపబడెను అందు ముస్లిములకు ప్రత్యేకప్రాతినిధ్యాన్ని వారి సంఖ్యకంటే చాలాఎక్కువ సభ్యులసంఖ్యను వారికి ప్రసాదించిరి. అదికూడా ముస్లింలీగువారికి తృప్తి కలిగించ లేదు ఇప్పుడు హైదరాబాదు రాష్ట్రములో ఏర్పడిన తూకముసిద్ధాంతము ప్రకారము బ్రిటిషిండియా అంతటను సరాసరి సమానసంఖ్యలో తమకు ప్రాతినిధ్యముండవలెనని వారభిప్రాయ పడుచున్నారు.

ఇప్పుడు ఇండియా దేశమునకు కష్టకాలము సంభవించియున్నది. జపాను బర్మాద్వారమువద్ద బలముగా దడదడ తట్టుచున్నది. సింగపూరును సమీపించినది. సింగపూరుపోతే ఇండియాకు ప్రమాదం అని అమెరికామంత్రిగారు సెలవిచ్చినారు. కాంగ్రెసువారు ఇది మాదేశముకనుకనా త్యాగము చేసేదానికి ఎవరిముంగిటికైనా పోరాడవలెను ఇదినాయిల్లని నాకునమ్మకం కలిగేవరకు నేను త్యాగము కొంకదలింపను అని ముస్లింకొంటున్నది. దేశమునకంతటికిని కాంగ్రెసే ఏకైక ప్రచండ జాతీయసంఘమని యందరు గుర్తించిన సంగతే అట్టిసంస్థ యీవిధంగా అంటున్నది. ముస్లింలీగువారు మదురునిండి పిల్లివాటముగా కుర్చున్నారు. కుంటిసుంకరి బెదరింపులతో అటుఇంగ్లీషు ప్రభుత్వాన్ని ఇటుకాంగ్రెసుశక్తిని చూడునేనేమి చేస్తానో అనిబెదరించుచునే యున్నది. దేశములో రానున్న భయోత్పాతాన్ని ఎదుర్కొనే సన్నాహాలు చేయుట మాత్రము ప్రజాసామాన్యంలో లేకపోయింది. ఇట్టిసందర్భములో హిందువులును ముసల్మానులును మేము వేరు మీరు వేరు. మేము ఎక్కువ మీరుతక్కువ సెట్టినేరు లింగంనవాసేరు అన్నట్లు మాతూకం ఎక్కువ మీదితక్కువఅని వాదించుకొంటూ కూర్చుండినచో ముందుకీతూకాల కేమేమిప్రమాదాలు కలుగునో యేమో! ప్రక్కయిల్లు నిప్పంటుకొన్నప్పుడు మనయింటిని భద్రముచేసుకొనుటకు మారుగా పరమానందయ్యగారి శిష్యులవలె తర్కించుకొంటూ కూర్చుంటే మనముకూడా అందు ఆహుతి కావలసివస్తుందనే పరిజ్ఞానం మనకు లేకపోయెను.

మతవర్గాల సంధివలన నేమైనాలాభమున్నదా? ఏ యుభయవర్గాలు కాని హృదించి సమాధానపడితే తప్పకుండా లాభమే ఉంటుంది. దానికి న్యాయము, నిష్కల్మష హృదయము, నిర్బంధరాహిత్యము అను లక్షణాలు ప్రధానమైనవై యుండును. అటు కాకపోయినచో ఎన్ని తాత్కాలిక సంధులు, సమాలోచనలు, షర్తులు కావించుకొన్నను వాటికి స్థిరత్వముండదు. మహాత్మా గాంధీగారు గతవారము హరిజన పత్రికలో మతవర్గ సంధులను (Communal pacts) గురించి ఒకవ్యాసము వ్రాసినారు. దానిని మా పత్రికలో ప్రకటించినాము. దానిని చదివినచో "హృదయపూర్వకమైన (సమాధానములు కానిచో మతవర్గ సమాధానాలు వ్యర్థమైన వగును" అని వారు సెలవిచ్చినారు. "ప్రత్యేక ప్రాతినిధ్యము మూలాన భావములయొక్క (హృదయముల యొక్క) ప్రత్యేకత సిద్ధించినది." అనియు సెలవిచ్చినారు ఇందు ప్రత్యేకముగా అర్థవంతమైనది. ఈ భారత దేశములో ఎంతకాలము మతములను రాజకీయములో కలిపి మతవర్గాలకు ప్రాధాన్యత నిచ్చుచుందురో అంతకాలము హిందూ ముస్లిం విభేదాలు తొలగిపోనేరవు మనస్పర్ధలు పెరుగుతూ యుండును. అది దేశానికి క్షేమకరముని ఏ బుద్ధిమంతుడును చెప్పడు.

"ఒకరినుండి మరొకరిని మతము వేరువిభజించవడం కాలాతప్పు. మతమునుబట్టి వచ్చును అట్టి మతానికి ప్రాధాన్యత ఇయ్యగూడదు భూమ్యాదాయములో, ఆరోగ్య, పోలీసుశాఖలలో, న్యాయస్థానములో ఇతర ప్రభుత్వ శాఖలలో హిందూ ముస్లిములకు ఏమైనా పరస్పర భిన్నములగు అంశాలున్నవా? మతానికిన్ని వ్యవహారానికిన్ని ఏమిన్ని సంబంధముండకూడదు.' అని మహాత్మాగారు వ్రాసినారు మౌలానా అబ్దుల్ గఫ్ఫారు బాదాబాయి నౌరోజీగారు, లోకమాన్యు సాగారు తాము పార్సీలమని భిన్నించియుండిరా? వారు కాంగ్రెసుగద్దెపై నెక్కి అందరిని శాసించలేదా? అని మహాత్మాగారు ప్రశ్నించినారు. ఇప్పుడు యావద్భారత ప్రజా సంఘమును మౌలానా అబుల్కలాం ఆజాద్‌గారు శాసించుటలేదా? ఖాన్ అబ్దుల్‌గఫ్ఫార్ ఖాను అంటే హిందువులలో గాంధిగారిపై నుండునంతటి ప్రేమ దేశమంతటను కలదనిన అందతిశయోక్తి ఏమియు లేదుకదా! ఖిలాఫత్ కాలములో స్వామీ శ్రద్ధానందుగారిని ఢిల్లీ మసీదు లోనికి తీసికొనిపోయి వేనవేల ముసల్మానులు మిమ్బరుపై నెక్కించి వారిగ్రసంగములను ఆదరించి ప్రేమించియుండలేదా? గణేశశంకర విద్యార్థి ముస్లిముల కొరకై ఆత్మ బలిదానము కావించుకొనలేదా? తుదకు మహాత్మాగాంధిగారే ౨౧దినాలు మృత్యువు తనకండ్లయెదుట తాండవించుచుండగా హిందు ముస్లిం ఐక్యత కై ఏమియాయానికని ఉండనట్టి అట్టిదీర్ఘకాలపు ఉపవాసవ్రతమును సాగించియుండలేదా? ఇట్టి సన్నివేశాలను ప్రజలు తొందరగా మరిచిపోవుదురు. ఎవరు మిత్రులో ఎవరు శత్రులో గుర్తించరు. ఎవరిది పరిశుద్ధ హృదయమో ఎవరిది కాదో పరీక్షించి చేయజాల్లరు.

ఇట్టి కష్టకాలములోనైనను హిందూ ముస్లిం నాయకులలో విభేదదృష్టి అంతరించిపోతే బాగుండేది. హృదయాలను కలిపే ప్రయత్నాలు ఈ తరుణములో కావలెను కాని వాటిని భగ్నపరిచే ప్రయత్నాలు సాగించకూడదు.

—

౧౯౪౩లో జపానును ఓడించెదము

బ్రిటిషు ప్రధాని విశ్వాసము

జనవరి ౨౭ వ తేదిన బ్రిటిషుప్రధాని చర్చిలు గారు బ్రిటిషు హౌస్ ఆఫ్ కామన్సు సభలో తమ మంత్రివర్గముపై సభవారికి విశ్వాసమున్నదను ప్రతిపాదనను గురించి మూడురోజులు చర్చచేయుటకు అవకాశమును ప్రారంభించుచు ౯౫ నిమిషములసేపు ఉపన్యసించిరి.

నేను ఈదేశమునకు తిరిగివచ్చినతర్వాత కామన్సుసభవారికి నాపై విశ్వాసమున్నదను నిర్ణయముచే నాస్థితిని బలపరచుటకు కోరవలెనను నిర్ణయము చేసికొంటిని. మూడురోజులు ఎటువంటి తిరువకప్పదాపటికములు లేకుండ చర్చజరుపుటకు నేనుఏర్పాటుగావించినాను. ఆచర్చలో ఏసభ్యుడుగానిమా పరిపాలనను గురించి గాని, మాపరిపాలనా క్షేపించిగాని, లేదాప్రభుత్వములో పద్ధతులను గురించి ఆక్షేపణ చేయుచు గాని ఒక్క సైనికశాఖ రహస్యములను తప్పించి తనకిష్టమగుఏమాటను గాని చెప్పవచ్చును ప్రజాస్వామిక పద్ధతి పనిచేయుచున్నదనుటకు ఇంతకంటె గొప్ప నిదర్శనమేది గాని ఉండవలదా?" అని చర్చిలు గారు చెప్పిరి.

ఇంకొదూరము సభవారివిశ్వాసప్రకటనకై తాము అదుర్దాపడుచుండుట ఎందుకో చర్చిలుగారు ఈక్రిందివిధముగ తెలిపిరి: "ఇటీవల తూర్పుఆసియా ప్రాంతమునుండి మనకు చెడుసమాచారము చాలావచ్చినది, ఇంకను ఎక్కువ రానిచ్చునట ను నేనిప్పుడే కారణములు చెప్పగలను. ఇటువంటి ప్రదర్శనములుగాని లేకుండజరుగునని ఎవడును నటనచేయజాలడు ...

...ఇంకొక కారణముకూడ ఉన్నది. ... సర్వోత్తమోటుముగా చర్చజరిగినతర్వాత నిష్కల్మషముగాను, స్పష్టముగా తెలియునట్లును, నిర్ధారణగా నుండునట్లు ఓటుచే నిర్ణయము చేయవలెననియు సభవారు ఒత్తిడిచేయకున్నచో, వారివిధిని తప్పినవారలగుదురు. సరిగా ఓటు నిర్ణయముచేసినచో మనమనస్థితిఏమో తెలియగలదు మనమిత్రులకు గాని శత్రువులకు గాని మనస్థితియు వారలస్థితియు తెలియగలదు. పరిస్థితులు చెడిపోయినవి, ఇంకను చెడనున్నవి కాబట్టియే నేను నాపైవిశ్వాసమున్నట్లు తెలుపుఓటును కోరనైనది.

బ్రిటనులో హెస్సుగారి పని

"కొన్ని నెలలక్రిందట ఇక్కడికి రడాల్ఫ్ హెస్సు విమానములోవచ్చినప్పుడు అతడుచర్చిల్ ముఠాఅని తానుచెప్పుచుండినప్రభుత్వము నకూలద్రోసి, హిట్లరుతో బేరమైనసంధి నిశకుదుర్చుకొనుటకు అనువగు ప్రభుత్వమును స్థాపించుటకు దేశములో కొంతమందితో మాట్లాడిన చాలునని నిశ్చయముగా తోచెను అతడు నేనీదేశమునకు తిరిగివచ్చినతర్వాత నన్ను బ్రిటిషుప్రభుత్వము అధికారమునుండి తొలగించవలయునా లేదా అన్నప్రశ్న పరంపరలు ఒకదెబ్బ నరాజ్యమునుండి నాకు చేరినవి. కాబట్టి సభవారు తమ అభిప్రాయమును తెల్పవలసిన అవసరము వచ్చినది.

రష్యాలిబియా యుద్ధములవలని లాభము

తర్వాత చర్చిలు రష్యాలో యుద్ధమునను బ్రిటిషువారు చేసినసహాయమువల్లను లిబియాయుద్ధము జరిపినందువల్లను బ్రిటిషుపక్షమునకు కలిగినలాభములను వివరించిరి ముఖ్యముగా రష్యాకు "చాలా యుద్ధసామగ్రిని సహాయముచేసి, పంపించినాము" అని చెప్పి "కానిరష్యాశక్తి అనుకూలముకానందువల్ల కొద్దిగానే వాగ్దానముతప్పినాము దానినిభర్తీచేయుటకు మొదటిలో ఎంతో ప్రయత్నము చేయుచున్నాము" అని చెప్పిరి. "రష్యావారివిజయమునకు తోడ్పడినదని మనసాయమొక్కటే కాదు కాని రష్యావారి దురదృష్టసమయములో మనసామగ్రి ఉత్సాహము నొసగినది" అనిచెప్పిరి. మూడు నాలుగు నెలలక్రిందట జర్మనులు రష్యాలో దూసుకొనిపోయి కాకసస్ పర్వతములను కొద్దిరోజులలో పట్టుకొనవచ్చుననియు, కాస్పియన్ సముద్రముదనుక రావచ్చుననియు, బాకులోని చమురు నిలయములను చేరవచ్చుననియు భయపడియుండిరి. అట్లువచ్చినచో, ఇప్పుడువచ్చుచుడు కొలదిపడినట్లు జర్మనులుసంకటపడుట ప్రారంభమైనచో అవసరము, వారలవలన కలిగియుండెడిది. రష్యావారి నౌకాబలము నాశమైనవల్ల సముద్రము వారల స్వాధీనమునుండి తొలగియుండెడిది. అందువల్ల టర్కీక్షేమమునకును, పర్షియా, ఇరాకు సిరియా, పాలెస్తయినులకును, వాటికావలనుండే సూయజ్, ఈజిప్టులకును భయమేర్పడియుండెడిది. ఆప్రదేశములన్నియు ఇప్పుడుమనవశములోనున్నవి. అని చర్చిలుగారు చెప్పిరి.

ఆఫ్రికాలో జర్మనుసేన ఈజిప్టుపై దాడిచేయుటకుముందు టోబ్రుకుపై దెబ్బతీయుటకు సన్నాహములు చేయుచుండెను. అందువల్ల ఈజిప్టుపై దాడిజరుగకుండ ఆపియుంచుట, టోబ్రుకుపై జయబారినదెబ్బను ఎదుర్కొనుట అవసరమయ్యెను. అందుకై చాలసేనను చేర్పవలసివచ్చెను. ఇందుకై సైప్రస్ నుండి కాస్పియన్ సముద్రమువరకుండిన సేనలను ఆఫ్రికాకు తెప్పించవలసివచ్చినది. ఇదంతయు చేసియుండనిచో టోబ్రుకు పోయియుండెడిది, జర్మనుసేనలు ఈజిప్టుమీదికిగూడ పోయియుండెవి. ఇప్పుడు సిరనైకాలో బ్రిటిషువశమగుట ఒకలాభము. లిబియాలో బ్రిటిషుసేనల అధికారి దృష్టిలో నుంచుకొన్న ఉద్దేశ్యము ఆఫ్రికాలోని జర్మనుసేనను నాశముచేయుటయే. దానిలో మూడింటరెండుపాళ్లను నాశముచేసినామని చర్చిలుగారుచెప్పిరి. ఇంకను మూడవవంతుకు లెక్కచేయవలసియున్నదనిరి. "ఇప్పుడు సిరనైకాలో స్థితిని చెప్పజాలను. మనలను చాలా సాహసియు, నేర్పరియగు శత్రువు ఎదిరించుచున్నాడు. అతనికిసహాయముగా క్రొత్తగా సేనలుకూడ వచ్చినవి. ఇప్పుడు మరొకయుద్ధముగూడ జరుగుచున్నది. కాని ఒక సంవత్సరముక్రింద జర్మనులు తటస్థరాజ్యములవారలతో కాము మిత్రులలోగా మాయాజాల్ చేరగలమనుకుచుండిరి. అప్పుడు కొందరు జర్మనులు ఆసూయిజ్ మీదికి వత్తురనుకొనుచుండిరి. టోబ్రుకుపోవుననియు, ఈజిప్టుపైకి జర్మనులు దూకగలరనియు మరికొంకరు భయపడుచుండిరి. ఇప్పుడు మనము శత్రువును వెనుకకు నెట్టివేసినాము. అతనికిమనకంటె మూడింత లెక్కువనష్టమైనది మధ్యధరాసముద్రంమీదుగా అతనిసేనలను తెచ్చుచుండిన అనేకములైనజర్మను నౌకలను మనజాగ్రత్తలుముందిపివేసినవి. కాబట్టి దీనినిమీదు విజయమనినను, అనకున్నను, ఇప్పటికిదీనిని ఒకలాభసాటి బేరమని చెప్పవచ్చును. ఈజిప్టు, పాలెస్తయిను, సిరియా, ఇరాకు, పర్షియా ప్రాంతములందు రష్యావారి పోరాటపు ఫలితముగా, కాకేసస్ మరియు కాస్పియను నిలయములు శత్రువుకు వశము కాకుండుటయేగాక, అక్కడి మనసేనలను ఇంకను బలపరచుకొనుటకు మనకు అవకాశము లభించినది.

తర్వాత చర్చిలు గారు బ్రిటిషుసేనలు ప్రాచ్యమిడిల్ఈస్టుకు వెళ్లిపోయి జర్మనుసేనలకు ఇంకొకవైపు పనిపెట్టియుండవలెనా అను ప్రశ్నకు సమాధానముగ, దానివల్ల మలేయాద్వీపకల్పములో పసిఫిక్ ప్రాంతములలో తూర్పుఆసియా ప్రాంతానికి చాలినంతసేనను, విమానములనుపంపించలేదని ఆక్షేపించేవారలకు సమాధానమిచ్చుచు చర్చిలుగారు "బ్రిటను, బ్రిటిషు సామ్రాజ్యము ఒంటరిగా జర్మనీఇటలీలతో యుద్ధముచేయుచు, ఆదేశములు మరియు వాని సామంతదేశములలో కూడ ౭౦ డివిజనుల సేనలు, ప్రపంచములో మూడవస్థానమునక్కెక్కినటువంటి సంపూర్ణముగా సన్నద్ధమైయుండగలనమయము ఇటలీకిగూడ యున్నను, అసలు ఈ దేశాలను మనసేనలను తూర్పుఆసియా ప్రాంతము వంటి విస్తీర్ణప్రదేశములలో విభక్తములను చేసియుంచినచో మనము నాశమయ్యెడివారలము" అని చెప్పిరి. అసలు లిబియాప్రాంతమునయుద్ధము జరుగుచుండినపుడు అక్కడికిముందుగా సేనలనుబంపక, ముందుజపానువచ్చి మీదపడగలదని తూర్పుఆసియా ప్రాంతానికి సేనలను ఇదిగాపంపినపనిలేకుండ పెట్టుట సరియైనపద్ధతి కాదని చర్చిలు గారు చెప్పిరి. అందువల్ల అమెరికాయుద్ధములో జోక్యముకలిగిన తర్వాతగాని అట్లాంటిక్ ఆసియాప్రాంతమున గట్టిదెబ్బనుగైకొనవలెనుకాదని తలచితిమని చర్చిలుగారు ఒప్పుకొనిరి. ఇప్పుడు అమెరికాయేగాక మొత్తము ౨౬ రాజ్యాలు తమతోకూడ జపానుకుప్రతికూలపక్షమున చేరియున్నవి గనుక జపానును ఓడించవలసినభారము వాటిపైనికూడ కలదనిరి. బ్రిటనులోఇంకను ఎక్కువయుద్ధసామగ్రి ఉత్పత్తి చేయుంచియుండినచో తూర్పుఆసియాప్రాంతమునకు సమృద్ధిగాసహాయమును పంపవీలై యుండెడిదను ఆక్షేపణను చర్చిలు గారు చెప్పిన సమాధానమేమనగా, సామగ్రిఇప్పుడు ఎక్కువగానే ఉత్పత్తియగుచున్నదనియు, అసలునిజమైన చిక్కు సేనను సామగ్రిపంపించుటకు చాలినన్ని నౌకలు లేకపోవుటయేననియు చెప్పిరి. కాబట్టిఇప్పుడు కొందరు ఆక్షేపించుచున్న దానికంతటికి తానేబాధ్యుడననియు, అందుచేతనే తమనూచించినట్లు సేనానాయకుని ఈసేనానాయకుని బాధ్యునిగచెప్పి తొలగించివేయుటకు తాను ఒడంబడననియు తానుచేసినఏర్పాటు సరియైనదని సభవారు ఒప్పుకొన్నచో తనయందువిశ్వాసమున్నట్లు ప్రకటించవలెననియు చర్చిలుగారుకోరిరి.

క్రొత్త ఏర్పాటులు

తర్వాత చర్చిలుగారు డిసెంబరు ౧౮వతారీఖున బ్రిటిషుసేనలను అవసరమైనస్థానాలకు పంపించుట జరిగినదనియు దానిఫలితములు రాబోవు కొద్దివారములలోనో, నెలలలోనో తూర్పుఆసియా ప్రాంతమున కనిపించగలవనియు చెప్పిరి. తాను అమెరికాకుపోయి మాట్లాడినతర్వాత రూజ్వెల్టు గారుకూడ అనేకదేశములనుండి సేనలను ఓడలలో జపాను నెదుర్కొనుటకై పంపించు ఏర్పాట్లు చేసిరనిరి.

అమెరికాలో అమెరికా సంయుక్త రాజ్య సైనికశాఖ ముఖ్యాధికారులుమున్నగు, బ్రిటిషుసైనికశాఖవారి ఆదేశముల ప్రకారము వర్తించు ప్రతినిధులు మున్నగువారలతోకూడినసమితి వాషింగ్టనునగరములోనుండి యుద్ధకార్యములనుగురించి ప్రతిరోజు చర్చచేయుచుండునట్లు ఏర్పాటు చేయబడినదని చర్చిలుగారుచెప్పిరి. స్టాలినుగారితోను, చియాంగ్ కయిషేక్‌గారితోను ఇతర మిత్రరాజ్యాలవారలతోనుగూడ సాధ్యమైనంతవరకు హితసమాలోచనలు జరుపబడును. అందునులో బ్రిటను, ఆస్ట్రేలియా న్యూజీలాండు, డచ్చి ఈస్టిండీసు దీవులు మున్నగువాటితో ఒకపసిఫిక్ సమితి ఏర్పాటుచేయబడును. ఈ సమితికి బ్రిటిషుసైనికముఖ్యాధికారులతోడ్పడుచుందురు. ఈసమితియొక్క అభిప్రాయము వాషింగ్టనులో సమితికి తెలియజేయబడుచుండును కాని అందరులోనందరఅదివసమితిగూడ వాషింగ్టనులో నేయుండవలెనని ఆస్ట్రేలియా, న్యూజీలాండులుకోరుటచే అవిషయము రూజ్వెల్టుగారికి తెలియజేయబడినదని చర్చిలుగారుచెప్పిరి. ఆస్ట్రేలియా న్యూజీలాండులకు తూర్పుదిశభాగమున అమెరికా సైనికాధికారుల బాధ్యతయును హిందూమహాసముద్రము మీదుగా ఇండియావరకునుండేప్రదేశము బ్రిటిషు సైనికాధికారుల బాధ్యతకును అప్పగించబడినవి, బ్రిటిషుయుద్ధమంత్రివర్గమందు ఆస్ట్రేలియా న్యూజీలాండుల ప్రతినిధులను ఇతరడొమినియనుల ప్రతినిధులనుకూడ చేర్చుకొనుటకు చర్చిలుగారుఒప్పుకొనినారు. బ్రిటిషుసామ్రాజ్యసహాయార్థము అక్కడక్కడికి పంపించబడిన ఆస్ట్రేలియాసేనలను ఆస్ట్రేలియాకుగాని, లేక పసిఫిక్కుప్రాంతములో అవసరమైనచో అక్కడికిగానిపంపించుటకు చర్చిలుగారు ఒప్పుకొన్నారు అమెరికాఆస్ట్రేలియా న్యూజీలాండు లతోకలిసి ఆస్ట్రేలియా, న్యూజీలాండులభద్రతకై అవసరమైన అనేకచర్యలనుగైకొనుచున్నామనియు, సేనలు,యుద్ధసామగ్రికూడ పంపబడుచున్నదనియు చర్చిలుగారుచెప్పిరి.

కాని ఇప్పుడుజపానువారు ఫిలిప్పైనుదీవులలోను, ఈస్టిండీసుదీవులలోను సంపత్సమృద్ధస్థానములనుపట్టుకొనుటకును, ముందుకుతరుమిదాడి చేయుటకును వీలుగానిరంతరమైవచ్చుచో ఎదిరించగలుగుటకు అవసరమైన సైనికస్థానాలనుదీవులను పట్టుకొనుటకు ప్రయత్నించుచున్నారు ఆస్ట్రేలియాపై ఆక్రమించుటకు యత్నించబోరని చర్చిలుగారుచెప్పిరి. ౧౯౪౨ ౧౯౪౩లో జపానుపై గొప్పదండయాత్రచేయగలమని చెప్పిరి, అప్పటికి బ్రిటిషుఅమెరికను నౌకలు పసిఫిక్‌ప్రాంతమున అప్రతిహతమైన అధికారమును ప్రదర్శించునట్టిదిగా చేయగలవని చెప్పిరి.

తుదకు చర్చిలుగారు తాను రూజ్వెల్టుగారితోకలిసి చేసికొన్న అనేకనిర్ణయములలో ముఖ్యమైనదొకదానిని బయటపెట్టుట మంచిదికాదని విచారపడిరి. బ్రిటనుకు ఇప్పుడువచ్చినసేనలుగాక ఇంకా అమెరికానుండి రాగలవనిరి. అందువల్ల బ్రిటను నుండి ఇప్పటికంటె ఎక్కువసేనలను అవసరమైనచోట్లకు పంపవీలగుననిరి. అమెరికావారి విమానాలుకూడ బ్రిటనురక్షణకై తోడ్పడగలవనిరి. జర్మనీపైదాడి ముందుముందుఇంకను ఎక్కువ చేయగలదనియు, దానిలోకూడ అమెరికావారి విమానాలు తోడ్పడగలవనియు చెప్పిరి.

జపానునుఓడించినచో హిట్లరు ఓడిపోవడనియు, కాని హిట్లరునుముందు ఓడించినతర్వాత జపానుకుకొద్దికాలము మిగులుననియుచెప్పుచు చర్చిలు గారు,అట్లని పసిఫిక్‌ప్రాంతపుయుద్ధమును అముఖ్యమని నిర్లక్ష్యముచేయుదుమని అర్థముగాదు, ఇంతవరకు అపజయములేక లేకనను భవిష్యత్తును గురించి తనకు ఆశాజ్యోతి కనిపించుచున్నదని సభవారితో చెప్పిరి.

ఓ. ౬ వ పేజి చూడుడు

ఇలలో నిజమైన కొన్ని కలల సంగతులు

"అన్సర్సు" అను ఒక పత్రికలో గ్విపి-జె. యల్ యస్ట్రింజి అనువారు కలలో కనపడి, ఇలలో కూడ నిజములైన కొన్ని సంగతులను తెలిపినారు.

జర్మనులు పోలెండుపై దండయాత్ర చేసినప్పుడు, విమానాలనుండి వేసిన బాంబులచే గాయపడిన ఒక పోలిషుజాతీయ బాలిక ఇప్పుడు ఇంగ్లాండులో నున్నది. ఆదండయాత్రకొంచెములో ఆబాలిక కు ఒక కల వచ్చెను, అందులో ఆమె తండ్రి జీవితకపడి తాను చంపబడితినని చెప్పెను. అదే సమయములో ఆబాలిక ఏ ఆసుపత్రిలో నుండెనో అది పూర్తిగా బాంబు దెబ్బచే కూలిపోయినట్లు కలలో కనపడెను. అంతనామె భయపడి మరునాడే ఆసుపత్రి నుండి లేచి ఒక మిత్రుని ఇంటికి పోయెను మరికొంత సేపటికే ఆయాసుపత్రిపై విమానాలదాడి జరిగి అది విధ్వంసమయ్యెను. ఆబాలిక తండ్రి మరణించినట్లు ఆ రోజే ఆ బాలికకు సమాచారము వచ్చెను.

మొట్టమొదటి బ్రిటిషు సైనిక విమానము శైరూపము నచేయగలనో తెలిపిన జె-డబ్ల్యు డన్నేగారు బాల్యములో తాను కనిపెట్టిన ఒక విమానములో తానెగురుచుండినట్లు కనెను. అప్పటికి అతనికి విమాననిర్మాణమంటే నే తెలియదు- తరువాత ఎన్నియో ఏండ్లకు అతడు సరిగా అటువంటి విమానము నే నిర్మించెను.

పోయినయుద్ధమునకు కొద్దికాలముముందు డన్నేగారు మరొక విచిత్రమైన కలను గనియుండిరి అందువారొక విమానము కూలినట్లును, అకూలిన చోటికి అతడు పోయి చూడగా కూలిన విమానము నుండి ఒక అధికారి లేచి తన వైపున వచ్చుచుండినట్లును, చూచిరి- కొనిఇంతలోనే మెలకువ వచ్చెను. తర్వాత డన్నేగారికి అయ్యకారి సరిగా తన కలవచ్చియుండిన సమయమునకే విమానము కూలుటచే చచ్చినట్లు సమాచారము తెలిసినది-

ఇంకొక సంగతి లార్డుడఫరిన్ గారు ఒక సారి కలలో శవాలను పెట్టుకు బండిలో సమాధికి పోవుచుండినట్లు కనెను- ఆబండినితోలుచున్న వాని ముఖము అదొక అసాధారణవిధముగనుండెను. ఆముఖమును డఫరిన్ గారు బాగుగా జ్ఞాపకముంచుకొనియుండిరి- కొన్ని రోజులతర్వాత డఫరిన్ గారు ఒక హోటలు దాబామీదికి యాత్రిక్కుపై ఎక్కబోవుచుండగా, లిఫ్టుతోకూడ నుండిన భృత్యుని ముఖము తనకు కలలో కనిపించిన బండితోలు వాని ముఖమును స్మరణకు తెచ్చెను. అప్పుడు డఫరిన్ గారు భయపడి లిఫ్టు నెక్కక దూరముగా ఉండిపోయెను. లిఫ్టు ఎక్కినవారలతో పాటు పైకెత్తబడినది లిఫ్టు దాబావరకు పోకముందే పైదో తెగి లిఫ్టు నేలమీద పడెను. అందున్న వారలందరును మరణించిరి-

ఇదివరలో ఒకప్పుడు లండనునగరానికి లార్డు మేయరుగనుండిన సర్ యస్ట్రోమపర్ గారు ఒక యుద్ధనౌకంపెనీలో ఉంటుండినప్పుడు వారి దృష్టికి వచ్చిన ఒకకల తెలిపినారు-అదేమనగా, ఒక తల్లికి తన బాలకుడు పనిచేయుచుండిన ఒక ఓడ అందున్న వారలతోను పూర్తిగా పత్తాలేకుండపోయినట్లు కలవచ్చినది. అందుపై ఆ తల్లి భయపడి, ఆ వసరమేకూర్చి నాను చెల్లించియైన ఆబాలకుని మరొక ఓడకు మార్పించవలసినదని తొందరపెట్టెను అట్లే చేయబడినది. తర్వాత ఆ ఓడ చేసిన ప్రయాణము లోనే అది లోపలనుండిన ప్రయాణీకులందరితో నీటమునిగెను-

జె-బి. ప్రిస్ట్లీ అనునవలా రచయిత యొక్క భార్యకు లానొక వీధియందు వైరిలో ఉపద్రవముచే మరణించినట్లు కలవచ్చెను: ఆమెకు కలపోయినెం అకువచ్చిన తర్వాత కూడ తాను జీవించియున్నానను స్పృహయే లేకుండెను- మరునటిరోజు మధ్యాహ్నము ఆమెపిక వార్తాపత్రిక యందు తన పేరుగల ఒక స్త్రీయు తన వేషమునగాని బంధువు కానట్టియు మరొక యామె కొద్ది పులో మరణించినట్లును, ఆమరణము తనకు కలలో కనిపించిన వేళకే, అదే విధముగ సంభవించినట్లును, వార్త చదివెను.

ఇంకొక కల క్రీ||శ| ౧౯౨౬|| సంవత్సరములో మాంచెస్టరునగరమందు నివసించుచుండిన ఒక తల్లికి తన భర్త తన బిడ్డల నిరువురిని చెప్పకుండ తీసికొనిపోయి చంపివేసి, ఆ శవములను చిన్న బాలకులకు విద్య నేర్పుటకుపయోగించు ఒక తోటలో పాతి పెట్టినట్లు కలవచ్చెను, అ తల్లి లేచి గందరగోళపడుచు పోలీసులవద్దకు పోయి చెప్పెను. మొదట పోలీసులు ఆమె మాట చెప్పకుండనే నంగీకరించిరి ఆమె ఇదివరకు ఆనగరమునకు పోయియుండలేదు. కాని ఇపుడామె కలలో నిర్మాణమైన ప్రకారము నే యగా చెప్పగలలో ఆశవము లుండినచోటికి పోలీసులను తీసికొనిపోయి చూపెను.

కలలో కొన్ని చికిత్సలు తెలిసినవి, ఉదాహరణము ౧౯౧౮లో ఆఖరి వినాశియగు కేమ్సబ్బెల్ గారికి యుద్ధములో గాయములతగిలి... తర్వాత అతనికి మహాయుద్ధము హోరీ వైపులో పరిపాటి చిక్కిపోయిన వద్ద నిలచిబడినట్లు కలవచ్చెను దీని భావన గాగ్రహించి అతడు అకలలో వచ్చిన చోటి సమీపమునకు పోయి ఒక వారము నివసించెను... ఆ వారమునలో అతడు పలుమారులు అక్కడి పవిత్ర జలములో స్నానమాడెను. తిరిగి అతడు ఇల్లు చేరుకొనువరకు అతని దెబ్బలు పూర్తిగా పోయెను-

రెండవ ప్రపంచ యుద్ధము ప్రారంభమైన తర్వాత ...

తెరరెండు క్రీమార్ విల్సు అను నతనికి చిన్నతనములో ఒకసారి కాలు చాలవిపరీతముగా కాలినది. వైద్యులు అతని కాలు ఎప్పటికి నయముకాదని చెప్పిరి-ఒకనాటి రాత్రి ఆబాలునికి కలలో ఒక దేవత వచ్చి అకాలిని తాకినట్లు కనిపించెను- వెంటనే అకాలు బాగైనట్లు కూడ కనిపించినది-తెల్లవారిలేచి చూచునప్పటికి కాలిలో వంకర యే లేదు-

లేడీ ఆండర్ బెరీ అను నామెకు ఒక సారి ౧౯౩ సంవత్సరమందు కలవచ్చినట్లును, అందుకు కట్టకడపట వచ్చినవానిని ఎవరో హత్య చేసినట్లును కలవచ్చెను-ఆమె భయపడినది- ఆమెమిత్రులు నవ్వి, కలకై భయపడవలదనిరి-కాని సర్ హెన్రీ విల్సన్ అను వానిని ఐరిషు పాశీఖాదులు లండనునగరానికి వెలుపల చంపివేసినట్లు సమాచారము తెలియగా అమిత్రులు నవ్వు మానిరి- విందుకు వచ్చినవారలలో అతడే ఒకడు.

౧౯౩౭లో జెనా విద్యాపీఠమందు మనస్తత్త్వశాస్త్రవేత్తయగు హాఫ్మాన్ ఫెర్ గారిని అవసానదశలో నుండిన ఒక విద్యార్థివద్దకు పిలిచిరి. ఆ విద్యార్థి తనకు మరణము సన్నిహితమైనదని కలవచ్చినట్లు చెప్పెను-తన మరణానంతరము అంత్యక్రియలు పూర్తియైన తర్వాత తన పెట్టెను తెరచి అందలి లేఖను చదువవలయునని అతడు ప్రొఫెసరును కోరెను- ఆ ప్రొఫెసరు అట్లే చేసెను- ఆ లేఖలో ఆ విద్యార్థి ఎప్పుడు మరణించినదియు, అతనిని ఎక్కడ భూస్థాపితము చేసినదియు సరిగా వ్రాయబడియుండెను- మరియు ఆ లేఖలో ఆ విద్యార్థి తన గోరీ ఆకారము కూడ చిత్రించియుండెను-

జాన్ లీ అను వాడు ౧౮౮౪లో ఒక హత్యా సందర్భములో ఉరిశిక్ష విధించబడెను. ఉరితీయబడుటకు పరిగా ముందురోజే అతనికి కలలో అతడు తన ఉరితీయబడుటకు పోవుచున్నట్లు కనిపించెను- తాను ఉరికంబమెక్కినట్లును, దానిగడియలాగబడినట్లును, కాని అది సరిగా అడక పోయినట్లును, జెయిలు అధికారులు అతనిని దించి, ఆ ఉరిగడియను ఒక ఆంపముతో సరిచేసినట్లును, మరల అతని ఉరికంబము నెక్కించినట్లును మరల అగడియ అడకపోయినట్లును కలలో కనబడినది- ఇట్లు మూడుసార్లు చేసిన యత్నము విఫలముకాగా అతనిని తిరిగి జెయిలులోకి చేర్చిరి- జాన్ లీ తనకు వచ్చిన కలను వార్డరులకు తెలిపెను- కాని వారలు నమ్మలేదు- తర్వాత ౨౦ ఏండ్లకు అతడు విముదలపొందెను- అప్పుడును అతడు తనను ఆ న్యాయము గాశిక్షించినట్లు చెప్పుచుండెను-

వర్ధా కాంగ్రెసుసభా విశేషములు

డాక్టరు పట్టాభిగారి వివరణ

మచిలీపట్నం, జనవరి 31—

వర్ధాలోజరిగిన డాక్టరు బి పట్టాభిసీతారామయ్యగారుఅఖిలభారత కాంగ్రెసుపరిషత్తుప మావేశముగురించి, తీర్మానముఅనుసరించిచేసిన ఒక వ్యాఖ్యలోఇట్లు తెలిపినారు—

"బార్డోలీతీర్మానము తూచ తప్పకుండాకాంగ్రెసుకొనవచ్చునని అనేకమంది మహాసంతోషించినారు. ౧౯౪౦ సెప్టెంబరునెలలో బొంబాయి యందు పూర్వము గాంధీమహాత్మునికి ఏనాయకత్వమిచ్చబడినదో ఆనాయకత్వముతో లభించుటయే బార్డోలీతీర్మానముయొక్క అర్థముకనుక, ఆ తీర్మానమునతోసికేయబడవచ్చునని విశ్వసించిన వారికుత్సుకకూడకర్తవ్యముగా చేపుండెను—

అయిదు వర్గములు

భారతదేశములోగల కాంగ్రెసువాదులందరి నిఅనేకవర్గాలుగా విభజించవచ్చును— వర్ధావద్దజరిగిన అఖిలభారతకాంగ్రెసుపరిషత్తు సమావేశంలోగలపార్టీలను నాలుగుదు తరగతులుగా విభజించవచ్చును— ఒకవర్గమువారు యుద్ధసన్నాహలలో పాల్గొని,స్వతంత్రభారతదేశము మాత్రమే భారతజాతిరక్షణభారమునకు పూనుకోగలదని ప్రకటించకోరుదురు— జాతీయరక్షణ విషయములో భారతదేశము యుద్ధసన్నాహలలో చేరవచ్చునేమో, చేరి తెగయొంతవరకు సహాయముచేయవచ్చునో నిశ్చయింపగలది— స్వతంత్రభారతదేశము మాత్రమేనని రెండవవర్గంవారు భావించుదురు, ఈ యుద్ధతత్వము ఏకాంతమాత్రము సామ్రాజ్యతత్వముకాదు కనుక,అది ప్రజలయుద్ధంఅయినది కనుక, వెనువెంటనేనిరాక్షేపణగా యుద్ధసన్నాహలలో పాల్గొనగోరువారు మూడవవర్గమువారు వీరుకమ్యూనిష్టులు—నాలుగవవర్గంవారు సోషలిస్టులు—వారలుయేసందర్భములోను, యుద్ధసన్నాహలలో పాల్గొనవలెనను ఏ ప్రతిపాదనకైప్రకను చూడరు—అయిదవవర్గంవారు నూటికి నూరుపాళ్లు అహింసావాదులు—వారు యేయుద్ధములోనూ యెన్నడును పాల్గొనరు, ఇంకొకదృక్పథముతో చూచినచో మనలో ఇంకొక వర్గమువారున్నారు— ప్రతిపత్తివిషయములో యెట్టిరాజీయుప్రకటన ఒనగబడకపోయినా,వెంటనే యుద్ధసన్నాహలలో వారు పాల్గొనగోరుదురు—భారతదేశపుస్వాతంత్ర్య ప్రకటన,వెంటనే జాతీయప్రభుత్వస్థాపనజరిగినచో జాతీయరక్షణకర్యలలో భారతదేశము పాల్గొనవలెను దృక్పథముగలవారు కొందరున్నారు—

జాతీయ రక్షణ

"యుద్ధసన్నాహానికి జాతీయరక్షణ అనునది ఒకచల్లనిపేరు— ఏలయనగా ఈరక్షణయొక్కడ ప్రారంభమగునో యెక్కడఅంతమగునో రెవ్వరికి తెలియదు—నలయాయొక్కరక్షణ, దానిపరిధిరక్షణకో ప్రారంభమగును— ఒకభవనముయొక్క రక్షణ, దానిచివరణముట్లు ప్రాతపడిన బల్లెపు మొనలుగల రాటలకంచెను రక్షించుటతో ప్రారంభమగును—భారతదేశరక్షణ సింగపూర్,ఏడెన్, రక్షణతోప్రారంభమగును—వీరిలో ఇంకొకవర్గమువారున్నారు—ముందు స్వాతంత్ర్యప్రకటన కావలెనని వారుకోరుదురు—అదివిషయము ముందు తెలుపబడినతరువాత, యుద్ధసన్నాహలలో పాల్గొనవచ్చునేమో, పాల్గొనిన యేరీతిగా పాల్గొనుట సాధ్యమగునో మొదలైనప్రశ్నలను వారు ఆలోచింతురు—ఇందులో అహింసాతత్వానికి చెందిన ఒకవర్గమువారున్నారు. వారు నాలుగవవర్గమువారు—బ్రిటనుకిష్టసమయాలలో వారుసైనికసాయము భూతిని తెలుపుదురు. అయినను వర్గమువారికి అహింసాతత్వము యెట్టివిశ్వాసములేకున్నను, సర్వసందర్భాలలోను సహాయము నిరాకరణ చేయుటయే వారివాదము

ప్రజాభిప్రాయము ఈవిధంగాఒకచివరనుండి ఇంకొకచివరకు ఒటూటుటూకొటుకొనుచుండగా వర్ధాలోసమావేశమైన అఖిలభారత కాంగ్రెస్ పరిషత్తువారు బార్డోలీకార్యసమితి తీర్మానమును దృఢపరచవలెనా, మానడమాఅన్న సమస్యకుయెదుర్కొనవలసివచ్చినది. కాని, ఒక్క క్షణములో ఈసమస్య అణగిపోయినది—

గాంధిగారు ఉపన్యాసవేదికపైకవచ్చి సభ్యులను ఉపన్యసించుటకు ప్రారంభించగానే, అంతయు నిశ్శబ్దమయినది—ఆయనచెప్పినమొట్టమొదటిమాటలివి' "బార్డోలీతీర్మానమునకుసంపూర్ణముగా మీరు ఆమోదించవలెనని చెప్పుటకు నేను ఇక్కడకువచ్చాను—ఈసమస్యమీద అఖిల భారత కాంగ్రెసుపరిషత్తు చీలికయేర్పడరాదు—మనము వివిధవర్గాలుగా మనంతటమనమే చీలిపున్నాము—వర్గములప్రకారము వోటుచెయ్యాలెనని బోధిస్తే ప్రజలకు తప్పుత్రోవలు చూపించినవారము గుదుము…ఒకప్పుడు ఈతీర్మానముమీద భిన్నాభిప్రాయములసంఖ్యను తెలుసుకుందామని నేను అనుకొంటిని, కాని ఆభావము నిప్పుడు విసర్జించినాను" ఈమాటలతో అన్నిసందేహాలు తొలగిపోయినవి—సభలో నాలుగుమూలలకు ఒక క్రొత్త నిశ్చయభావము యేర్పడినది— విభిన్నవాదనలన్నియు చల్లారినవి—గాంధిగారివల్ల ఒకక్రొత్త సమాధానము ఉదయించినది—గాంధిగారు జవహర్లాలు తనచర్యలతో సహకారముచేయుచుండడం రాజాజీతో తనకుగల భేదాభిప్రాయము భేదాభిప్రాయాలున్నను బాంధవ్యము కలిగియుండడం—ఈ మొదలైన విషయములనని టిని ఉదహరించియుండినందున, అఖిలభారత కాంగ్రెసుపరిషత్తు చర్యలకు ఒకక్రొత్తపోకడయు, ఒక క్రొత్తవిశ్వాసమునుకలిగినవి వివిధవాదాలలోను, ప్రణాళికలలోను మునిగిపోక సిద్ధముగావున్నట్లు కనిపించుచున్న రాజకీయపరిస్థితికూడా. అందువల్లఒకక్రొత్తపోకడ, క్రొత్తవిశ్వాసముకలిగినవి— ఒక తెక్కరయొక్క జవాబు తెలిసి, దానినిచేయవలసిన పద్ధతి తెలియక తంటాలుపడి యెట్టకేలకు తెలుసుకున్నట్లయినది—ఆయన తన అనుచరులకు మొట్టమొదట తటస్థముగావుండవలెనని హెచ్చరించెను—వారొకవేళ తమమనస్సులమార్చుకొని వోటుచేసిననూడా, తీర్మానముఓడిపోకుండవుండుటకై సభ్యులెట్టువోటుచేయవలెనో గాంధిగారే నిశ్చయించిరి

తీర్మానముప్యాసయినది— ౧౫మందిమాత్రమే వ్యతిరేకముగా వోటుచేసిరి— పూనాతీర్మానమునకు పట్టినకష్టాలేవియు దానికిపట్టలేదు— పూనావద్ద భారతజాతికి యుద్ధసన్నాహాలలో పాల్గొందుమనునిశ్చయమున్నను దానికెట్టి విలువయులేకుండా పోయినది—గాంధీగారు దానికనుకూలముగాలేకుండిరి—జవహర్లాలు దానికనుకూలముగా వోటుచేయలేదు—కార్యసమితిసభ్యులలో సగముమంది దానిని బహిరంగముగానే ప్రతిఘటించిరి— అక్కడకు మిగిలిన ౧౦౦—కి పైగామంది యుద్ధసన్నాహాలలో ప్రభుత్వమునకుచేయబోవు సహాయము వాంచి, ఇండియాకుస్వాతంత్ర్యము ఇచ్చినట్లు మనకొక ప్రభుత్వముకనుప్పట్టునని ఆశించవీలులేదు కాని వర్ధాలో అట్లుజరుగలేదు— గాంధిగారియొక్క అహింసా సిద్ధాంతము ఇంకా భారతదేశాన్ని అంటుకొనివున్నదనీ, అందువల్ల ధారాళముగా యుద్ధసహాయముచేయుటకు అదేశానికిసాధ్యముకాదనీ భావించిన బ్రిటిషువార్తాపత్రికలవారికి ఈతీర్మానము అనంత సంతాపమిశ్రితమైనభావాలను కలిగించియుండవలెను.

ఏలయినగా, గాంధీగారి ప్రమేయములేకుండా ఆతీర్మానముప్యాసయినచో వారికెక్కువయిష్టముగావుండెడిది. బార్డోలీలో కార్యసమితివారికి గాంధిగారుపంపినలేఖనుగాను ఆనందించిన భారతీయులును, ఈఅసాధ్యత్వమ్మే యెట్లోఒకట్లునో వర్ధమురాకుండ తొలగిపోయానెఅని ఆనందించిన భారతీయులును బార్డోలీలోజరిగిన చర్యలనుబట్టి ప్రస్తుతరాజకీయపరిస్థితిని అంచనా వేసుకొనుటలో తాముచాలాదూరముగా పడిపోయినారని గ్రహించుకొనియుండవలెను

ఏదియెట్లుయినను భారతదేశపునాయకుడు గాంధీగారు అనియింౡదు మాఅమునరు ుడయినది— అయనఒకసారి తనచిన్న ప్రేలుకొద్ది చూపించినచాలు, ఈదేశములోను, విదేశాలలోనువుండు విప్లవుల,విరోధుల, ప్రతికూలుల,సంస్కారుల కలోనుంటకంటె అది ఒకటే యొక్కువ బలమయినదని రుజువుపడినది— వేరెన్నికనన్నుత్యాగముకో ర్యాచరణచరిత్రగల అ భారత కాంగ్రెస్ పరిషత్తువంటిసంస్థకు(రుగ్గములనుండి యెప్పుడుపుప్పదవమువచ్చునా అనితీవ్రంగానిరీక్షించుచున్న సమయములో, అపదలనుండితప్పించుకొనుటకుయీసందిగ్ధసమయములోయెట్లుప్రవర్తించవలెనను ఆలోచనయందు ఒనుకోకుండా,అకస్మాత్తుగా గాంధిగారికిచ్చిన ఉత్తరవును అంగీకరించి దానిబద్ధమైవుండుటగాంధీగారిఆధ్యాత్మిక సాయకత్వమునకు, రాజకీయనీతిదృష్టికి యెంతటి మహత్తరమైన నిదర్శనమో,వారిరాజకీయ విజ్ఞాన విశారదత్వమునకుకూడా అంతటి నిదర్శనమే. బార్డోలీ తీర్మానమునకు ఇక్కడవ్యతిరేకముకలిగినచో అదిమంచిదాకెడ్డదాఅనుమాటనుఅట్లుంచినను,పూర్తిచేయుటకు సాధ్యముకానిఒకలోపమును కలిగించివుండెడు— ఏలనగా,కాంగ్రెసు తన సొంతకార్యక్రమమేమియులేక, తెల్లబోయిమాచుచుండవలసివచ్చును—

దానిముందుఒక అగాధమైన అఖాతముకనిపెట్టుకొనివుండును. అందులోకి అదిపడిపోకతప్పనిఅవసరంభవించును— ఈఅర్థమైయేండ్లనుంచిఈభారతజాతి, తానుచేసుకోలేనంతటిపోన్నత్యమునకు ఎగురుదామని ఆశిస్తూవుంటే,సత్యాగ్రహోద్యమముయొక్క అగాధమైన లోతుమనకొకనిదర్శనమును మాపినది— సత్యాగ్రహంనిజముగా అనంతపరిమాణముగలది— దానికియెట్టిఅంతులేవు—అన్నిగణితశాస్త్రనిబంధనలకూ అతీతమైనది— అది ఒకనూతనప్రపంచమునుసృష్టిచేయును— ఆప్రపంచము సత్యాగ్రహములో నుండియే సృష్టించబడియుండవచ్చును. కాని దాని అనంతత్వముమాత్రం సంపూర్ణముగా సందేహితముగా వుండును,

---

అఖిలభారత తెలుగుమున్సూరుకాపు మహాసభ

అఖిలభారత తెలుగుమున్నూరుకాపు తృతీయ మహాసభ రాబోవు ఏప్రెలుమాసము మొదటివారములో హైదరాబాదునందు జరుపుటకుగాను, హైద్రాబాదు సికింద్రాబాదులోనుండు కులపెద్దలనుండి విరాళము వసూల్ చేయుటకుగాను కొందరు తిరుగుచున్నారు— ఉత్సాహవంతులు వీరిని విరాళములు యిచ్చుచున్నారు, వారము రోజులలో సుమారు ౧౦౦౦రూపాయిలు ప్రోగు చేసినట్లుగా తెలియుచున్నది—మరియు జిల్లాలలోను ప్రచారమునకుగాను విరాళమునకుగాను కొందరు వెళ్లినట్లుగా సూచిగా తెలియుచున్నది.

విమానాలదాడి జరుగునపుడు కర్తవ్యము

రంగూనులోనిఅనుభవముచే తెలియువిషయములు

"హిందు"లో హెచ్. డి. లాథాంగారివ్యాసము

హెచ్.డి.లాథాంగారు మదరాసు రాష్ట్రమునకు విమానములదాడినుండి రక్షణ యేర్పాటుచేయుటకై ప్రత్యేకముగా నియుక్తుడైనఅధికారి. వీరు రంగూనుకుపోయి రంగూనులో విమానాలదాడులవల్ల యేర్పడినసంగతులను మదరాసునుండి ప్రకటింపబడు "హిందు" దినపత్రికలో నొకవ్యాసముద్వారా తెలిపినారు. శత్రువిమానాలువచ్చుచున్నవని హెచ్చరిక చేయబడగానే వెంటనే పోయి దాగుకొను గోతులలోనుండుటయు, చిమ్ముబాంబులను వెంటనే ధ్వంసముచేయుటయు చాలఅవసరములని వారు చెప్పుచున్నారు. వ్యాసమందలి విషయములు ఈ క్రింద తెలుపబడుచున్నవి.

[illegible]

కొట్టి మంచిరక్షణగృహము కాని మంచి గోయిగాని లేకపాపడిన బాంబుదెబ్బనుండితప్ప తక్కినఅన్ని విధముల దెబ్బలనుండి బావాపురం పూర్ణమైనరక్షణ నొసగును. [illegible]

[illegible]

ప్రకటన

భోనగిరి హిమాయత్‌నగర్‌కంచెలో నెం.2645 [illegible] 9 ఫర్వర్దీ 1351 ఫ [illegible] 4 గంటలకు హర్రాజు చేయబడును. [illegible] రు 35/- [illegible] 25 [illegible]

హస్తు:—తూర్పు ఏడెల్లి శ్రీశైలం [illegible]

అంగస్ట్రా:— పడమర ఏడెల్లి బుచ్చయ్య

దక్షిణం హిమాయత్‌నగర్

ఇట్లు

రుద్రంగి వెంకయ్య, మల్లి యశమూర్తి

జిల్లా హైదరాబాదు-దక్కన్

డిఫెన్సు ఎగ్జిబిషన్ ట్రెయిన్

ముఖ్య నోటీసు

ఇంతకుముందు ప్రకటించినట్లు నాంపల్లికిని, సికింద్రాబాదుకును మధ్య ఒక స్పెషల్ రైలుబండి ఏర్పాటు చేయబడినది. ఈబండి వేళలకొఱకు ప్రత్యేక కరపత్రములయందు గాని రైల్వే టైమింగులనుగాని చూడుడు.

తమ స్వంత వాహనములలో వచ్చువారు బేగంపేట స్టేషను గుండా జాగీర్దార్సు కాలేజి దాటిన, నవాబు ఎక్బాలుద్దౌలాగారి మేడమీదుగా నున్న సికిందరాబాదు పోలీసుస్టేషనుదగ్గరకు వచ్చి చేరవలయును. అక్కడనుండి వారు ఎగ్జిబిషన్ ఉన్న ప్రదేశమునకు పంపబడుదురు.

సికిందరాబాదునుండి రానోరినవారు జేమ్సుస్ట్రీటునుండి బేగంపేట స్టేషన్‌కు వచ్చు రోడ్డునుబట్టి రావలయును.

హైద్రాబాదుబజారు ధరలు

[illegible]

విషయము	పల్లా ౧కి ధర
కిచిడిసాంబర్లు	[illegible]
గంబర్లు	[illegible]
[illegible]	[illegible]
రాంపాగర్లు	[illegible]
బాసమతి	[illegible]
"	[illegible]
ఆర్కాటి	[illegible]
"	[illegible]
[illegible]	[illegible]
జొన్నలు	[illegible]
[illegible]	[illegible]
గోధుమలు	
[illegible]	[illegible]
బన్సి	[illegible]
అవ్వాకి	[illegible]
[illegible]	[illegible]
ఎర్రగోధుమలు	[illegible]
తెల్ల జొన్నలు	[illegible]
పచ్చజొన్నలు	[illegible]
శెనగలు	[illegible]
కందులు	[illegible]
మినుములు	[illegible]
అలసలు	[illegible]
సజ్జలు	[illegible]
పప్పులు	
శెనగ పప్పు	[illegible]
కంది "	[illegible]
పెసర "	[illegible]
[illegible] "	[illegible]
మినుప "	[illegible]
[illegible] "	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
పచ్చి చెక్కెర (సీసాలు ౧౦ శేర్లు)	[illegible]
[illegible]	[illegible]
బొంబాయి	[illegible]
మద్రాసు	[illegible]
[illegible]	[illegible]
ఎర్రచక్కెర	[illegible]
[illegible]	[illegible]
ఎల్లిగడ్డ	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
నెయ్యి	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
వనస్పతి	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
పప్పు	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
" [illegible]	[illegible]
[illegible]	[illegible]
బంగారం	
[illegible]	[illegible]
[illegible]	[illegible]

బొంబాయి ధరలు

[illegible]

[illegible]	[illegible]
[illegible]	[illegible]
" [illegible]	[illegible]
బంగారు [illegible]	[illegible]
" [illegible]	[illegible]

గమనిక:—

ధరలు [illegible] తెలుపుచుందుము. అయినను ఏదైన పొరపాట్లుండిన దానికి పత్రికవారు బాధ్యులుకారు.

Golkonda Patrika

Volu 16 — No 75 | *Published on every Monday and Thursday — Hyderabad Dn.* | 2—2—1942

శ్రీకృష్ణదేవరాయల ఆంధ్రభాషా నిలయము

భువనవిజయసప్తాహ ప్రారంభము

హైద్రాబాదు ౨౮-౧-౧౯౪౨

ఈనిలయమువారు మాఘశు॥౧౩ స్థిరవారమున సాయంకాలం ౫గంటలకు పై మహోత్సవమును స్వమందిరమున ప్రారంభించినారు- ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ-రా-బ వెంకట రామారెడ్డిగారు, అధ్యక్షులకును, సామాజికులకును స్వాగతమిచ్చుచు యిట్లుపన్యసించిరి- నేటిసభకు శ్రీరా. బా. రాయని వెంకట రంగారావు బహద్దరు (మునగాల) జమీందారుగారు అధ్యక్షత వహించిరి-

స్వాగతోపన్యాసము

ఈగ్రంథాలయంవారు శ్రీకృష్ణ దేవరాయల పేరుతో ఒకవారందినాలు సభచేయుచున్నారు. ఈసందర్భములో మీకందరికిని హృదయపూర్వకంగా స్వాగతం ఇచ్చుచున్నాను.

కృష్ణదేవరాయలు ఆంధ్రులకు ఆంధ్రభాషకు గొప్పకీర్తిని గౌరవమును సంపాదించిపెట్టిరి-వారి జీవితములో పరాజయమనునేమాట ఒక్కనాడు కూడ లేకుండెను- ఆదినాటను. కిచ్చి పోయిన పెండటిసందేశము- వారు తెలుగుభాషను చాలా పోషించిరి-

"దేశభాషలందు తెలుగులెస్స అనిఆయనవ్రాసిపెట్టిపోయెను. ఇది ఆయనమనకిచ్చిపోయిన రెండవసందేశము.

కృష్ణదేవరాయలు ప్రతిదినము చీకటిలో లేచి మంచి నూనెతోగీ నూనెశరీరమంతా మర్దనచేయించుకొని జెట్టీలతో కుస్తీపట్టి స్నానముచేసిమరలగుర్రముపై స్వారిచేసి బాగా శరీరబలమును పెంచుకొన్నట్టివాడు. శరీరబలము ప్రతివానికిన్ని అవసరమనిన్ని ప్రతిదినం కసరతు చేయుట అవసరమనిన్ని ఆయన తనజీవితముచేతనువను మూడవసందేశమిచ్చి పోయినాడు.

ఏదివరలినా తెలుగువారు కృష్ణరాయలవారు ఇచ్చిపోయిన పైమూడుసందేశాలను జ్ఞాపకముంచుకొని అప్రకారం ఆచరించుకొందురనికోరుచున్నాను. ఈఏడుదినాల ఉత్సవములలో మనపండితులు చాలావిషయాలు తెలుపగలరు.

ఈదినంసభకు శ్రీరాజానాయని వెంకటరంగారావుబహద్దరుగారు అధ్యక్షులుగాఏర్పాటైయున్నారు. వీరినిగురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు. వీరు అందరికి పరిచయులైనవారు. శ్రీవారు స్వయముగా సుమారు ౩౦సం॥ల వరకు ఈగ్రంథాలయానికి అధ్యక్షులుగా ఉండినారు. వీరి ఆధ్యక్షతలో సప్తాహసభలు ప్రారంభమై విజయవంతముగా కావలెనని కోరుచు సభనుప్రారంభించుటకై అధ్యక్షులగు శ్రీరాజానాయని వెంకటరంగారావు బహద్దరుగారినికోరుచు మీతోపాటు సెలవుతీసుకొనుచున్నాను

అధ్యక్షోపన్యాసము

ఆంధ్రభాషాభిమానులారా!

"దక్షిణహిందూదేశములో నింతటివైభవప్రాభవశాలియగు చక్రవర్తి మరియొక్కడుపుట్టలేదనుటకు సందేహములేదు. విజయనగరసామ్రాజ్యములోకన్ని ప్రభుత్వకాలమందు, నపజయమన్నమాటయెరుగక మహాలక్ష్మీయగు విరోధిపీడల నెల్ల జెండాడి విజయలక్ష్మి చేపట్టబడుచుండెను

ఆంధ్రులకు దేవసమానుడగు శ్రీకృష్ణదేవరాయలవారు, శాలివాహనశకము ౧౪౩౦ శుక్లనామసంవత్సర మాఘశుద్ధ ౧౪ శుభదినమున విజయనగరసామ్రాజ్యమునకు పట్టాభిషిక్తులయ్యిరి. వారిసభాభవనమునకు "భువనవిజయము" అనుపేరుగలదు. అదిసార్థకనామధేయము-

ఆంధ్రసోదరులారా!

మాఘశు ౧౪ అగు నేడువసపర్వదినము- రాయలవారు పట్టాభిషిక్తులయిన యీపర్వదినములో ౪౩౨ దినములు గతాబ్దములందుగడచినవి నాల్గువందల ముప్పదిమూడవదగు నేడు మనమిప్పుడు సమావేశమయియున్నాము ప్రతిసంవత్సరము రాయలవారిజయంతిని మనముజరుపుచున్నాము- కాని ఈసంవత్సరము ఈశుభదినమును పురస్కరించుకొని, ఏడుదినములు, "భువనవిజయసప్తాహము" అనుశ్రీరాయలవారి సభానామాంకితముతో శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయమువారు ఈవుత్సవమును జరుపుచున్నారు ఇందుకునిలయపు కార్యనిర్వాహకులను అభినందించుచున్నాను.

ఈసందర్భమున నికొకమనవిచేయవలసియున్నది నిజాంరాష్ట్ర ఆంధ్రప్రముఖులలో మొట్టమొదటపేర్కొనదగినవారు శ్రీరాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారు శ్రీ రాజాబహద్దరువారు రాజమాన్యులు,లోకమాన్యులు. సంకల్పసిద్ధులు, తలచినదానిని అనతికాలములో క్రియారూపముగ పరిణమింపజేయు కార్యదీక్షవారియందుకలదు. పెక్కువిద్యాసంస్థలకు వారు కల్పవృక్షమైయున్నారు. అట్టి శ్రీరాజాబహద్దరువారు మనకధ్యక్షులుగానుండి తమవిశాల భుజస్కంధములపై మనభాషానిలయ కార్యభారమును వహించినందులకు నేను మిగుల సంతసించుచున్నాను.

నిజాంరాష్ట్ర నవమాంధ్ర మహాసభ

ఓరుగల్లు మండలకార్యకర్తల సమావేశము.

నిజాంరాష్ట్ర అష్టమాంధ్రమహాసభ గతసంవత్సరము జ్యేష్టమాసములో నల్లగొండజిల్లాయందలి చిలుకూరుగ్రామములో జరిగియుండెను. యీసంవత్సరము నవమాంధ్రమహాసభ జరుగవలసియున్నది. గతమహాసభల ఆచారముననుసరించి మహాసభ జరుపుటకు యిప్పటికి ఎక్కువవ్యవధిలేదు. ఇంతేగాక అష్టమాంధ్రమహాసభాసమయములో మనము నవమాంధ్రమహాసభనుమనమండలమున జరుపుటకు ఆహ్వానించియుంటిమి. మహాసభమనమండలమున జరుపుటకు ఇతరులెన్నియో సార్లుయిదివరకు ఆహ్వానించియున్నను అసాధారణపరిస్థితులవల్లనో లేక ప్రభుత్వమువారిఆజ్ఞ దొరకదనునిరాశచేతనో పిలువబడియుండినదికాదు ఆహ్వానించినప్పటినుండి యింతవరకు మండలవాసులముగమనము తగినశ్రద్ధవహించనందున ఇకముందు సభజరుగునను ఆశలేకుండ పోవుచున్నది- కాని నామమాత్రముగా మహాసభను జరిపెదమని మున్ముందు ఆహ్వానించి సమయమునకు ఏవోకారణములు చూపించి యితరమండలములవారిని జరుపుకొమ్మనిచెప్పుటకు మనమలవాటుపడియున్నను యీవిషయము ఒకవిధముగా మనబలహీనతకుకారణముగుచున్నదనుటకు ఏమాత్రము సందేహములేదు ఆహ్వానించిన ప్రతిష్ఠనిలబెట్టుకొనుటకై మహాసభనుజరుపుటకు ప్రయత్నించుట, అందుకైమనమందరము ఒకప్రదేశమున సమావేశమై యీసమస్యను పరిష్కరించుకొనుట, మనయందరియొక్క సత్వరవిధియైయున్నది- దురదృష్టవశ

మున మనజిల్లాసంఘము దీనస్థితియందున్నందున యిట్టిసమావేశముజరిగించుబాధ్యతను మేమువహించవలసిన ఆవశ్యకత కలిగినది- యీసమావేశము వరంగల్లులో ది ౭-౨-౧౯౪౨ స్వవసంగి మాఘ బహుళ వారము, శ్రీ సోమేశ్వరరావు వకీలుగారిగృహమున సాయంత్రము ౩ గంటలకు జరుపుటకు నిశ్చయించినాము కావున ఏతత్సమావేశమునకువరంగల్లుజిల్లానాయకులు, జిల్లాసంఘసభ్యులును, కార్యకర్తలుసానుభూతిపరులువచ్చి జయప్రదముగానొనరించగలరని ప్రార్థించుచున్నాము-యీసందర్భమునమహాసభాధ్యక్షులగు శ్రీరావి నారాయణరెడ్డిగారుఉచితమైన సలహాలొసంగుటకు ఆహ్వానపబడుచున్నారు- వారు యీమనవిని స్వీకరించగలరని విశ్వసించుచున్నాము-

ఇట్లు,

కొమరగిరి నారాయణరావు యమ్, రాసుపేధం కాళిసోమ వెంకటకిషన్‌రావువకీల్, సెదుమాలిజగన్నాధరావు కాళోజీరామేశ్వరరావువకీల్, హయగ్రీవాచార్లు. పెండ్యాలసత్యనారాయణ.

ఏమహారాజుసభనామ ప్రేరేపణవలన ఆంధ్రభాషావిషయక కార్యములకొక యుత్తేజము జనించునో, ఏసర్వంసహాధీశునికి చంద్రశాలాంగణము ఆంధ్రభారతికి రచ్చసావడియయ్యెనో, ఏసార్వభౌముడు ఆంధ్రకర్ణాటక సామ్రాజ్యములనేక భాషాసామ్రాజ్యమునకూ డనధివహించెనో, అట్టి శ్రీమన్మహారాజాధిరాజరాజపరమేశ్వర,మూరురాయరగండ, ఆంధ్రభోజ, శ్రీవీరప్రతాప శ్రీకృష్ణదేవరాయలవారి, పవిత్రనామమునుస్మరించుచు, ఈ"భువనవిజయ సారస్వతసప్తాహ" మహోత్సవము జయప్రదముగ ముగియుగాకయని, భగవంతుని ప్రార్థించుచున్నాను.

[illegible]
సందేశములు

ఈసప్తాహసందర్భమున ఆనెగొంది సంస్థానాధీశ్వరులును శ్రీకృష్ణదేవరాయలవారి వంశీయులునుఅగు శ్రీశ్రీరాజా శ్రీకృష్ణదేవరాయలవారు తాముఉత్సవమునకు పాల్గొనజాలనందులకుచింతించుచు ఉత్సవముజయప్రదముగ జరుగవాంఛించుచు సందేశమంపిరి ఇది సభలో చదువబడెను.

౧౯౪౨లో జపానును ఓడించెదము

౨ వ పేజీ తరువాయి

తనయందునవిశ్వాసము ప్రకటించవలసినదని తాను కోరుచుంటినని చర్చిలుగారు ముగించిరి-

చర్చిలుగారిఉపన్యాసముతర్వాత పలువురుసభ్యులు తమతమఆక్షేపణలను తెలిపిరి- కానిచాలవిక్కువమంది ఆక్షేపణలను తెలిపి వాటినిగురించిచర్చిలుగారు శ్రద్ధవహించవలసినదనిచెప్పుచు, చర్చిలుగారియందు విశ్వాసమున్నదనిరి. పెథిక్‌లారెన్సు అనుసభ్యుడు చర్చిలుగారి మంత్రివర్గములోనికొందరు చర్చిలుగారు దేశంలోలేనప్పుడు చాటుచాటుగవారిని అధికారభ్రష్టునిచేయుటకు కుట్రలుపన్నుచుండిరనియు, అటువంటివారలను తొలగించవలెననియుచెప్పిరి. భారతదేశానికి యుద్ధానంతరము అధినివేశప్రతిపత్తినొసగవలెననియూ పార్లమెంటులో అన్నిపార్టీలవారి అభిప్రాయమని భారతీయులకుతెలిపిన, ఆదేశమునుండి ఈయుద్ధవిజయానికి చాలాసహాయము లభించగలదని ఇష్టె మరొకసభ్యుడుగూడ భారతదేశములో ఇంకను ఎక్కువసేనను తయారుచేయునందుకు ఆక్షేపించిరి-ఈవిధముగా ౨రోజులపాటు గూడ చర్చలు జరిగినతర్వాత ఉప ప్రధాని అట్లీగారు సమాధానమిచ్చుచు భారతదేశీయులు సైనికులుగాపనికివత్తురుగాని వారికిచ్చుటకు చాలినంతయుద్ధసామగ్రిలేదనియు, పరిగాయిపుడు వారలను తయారుచేయుటకు కాలముచాలదనియు అది పూర్వంలోజరిగియుండవలసినపని యనియుచెప్పిరి అయినను ప్రభుత్వమువారు ఆ విషయమై ఉపేక్షచేయుచుండుటలేదనిచెప్పి ప్రభుత్వమందు విశ్వాసమున్నట్లు సభవారు ప్రకటించవలెననికోరిరి. అంతటితో ఆనాటిచర్చ ముగిసెను

మ. ఘ. వ. నిజాంస్టేటు రైల్వే

నోటీసు

జి. ఐ. పి. రైల్వేపాసింజరు రైలుబండ్లు తగ్గింపబడిన కారణమువలన 1. 2- 1942తేదినుండి కాజీపేట- బెజవాడలమధ్య నెం8 డౌనుమరియు 7అప్‌మిక్స్‌డ్ రైలుబండ్లును, బల్హార్షా- కాజీపేటసెక్షనుమధ్యలో నెం, 13 అప్ మరియు14 డౌను మిక్స్‌డ్ రైలుబండ్ల కాలములుక్రింద నుదహరింపబడినరీతిగా మార్చబడును.

7 మిక్స్‌డ్			8 మిక్స్‌డ్		
బెజవాడ	పోక	19 20	కాజీపేట	పోక	23-37
డోర్నకల్	రాక	23-00	డోర్నకల్	రాక	02-20
	పోక	23-30		పోక	02-37
కాజీపేట	రాక	02-40	బెజవాడ	రాక	06-10
13 మిక్స్‌డ్			**14 మిక్స్‌డ్**		
కాజీపేట	పోక	05-10	బల్హార్షా	పోక	16-00
బల్హార్షా	రాక	12 00	కాజీపేట	రాక	22-35

వివరములు టైములను తెలియగోరువారు స్టేషనులలో షీట్‌టైమ్ టేబిల్సులను చూడుడు. హైదరాబాదు దీ. జి.- బెజవాడకు త్రూకోచీలు, ఇపుడు కాజీపేట- బెజవాడలమధ్య నడుపబడుచున్న నెం. ... ఎక్స్‌ప్రెస్ రైలుబండ్లకు 1- 2- 1942నుండి పై కాలములప్రకారము నెం. ... మరియు నెం 7 అప్ రైలుబండ్లలో నడుచును

సికింద్రాబాదు-దక్కన్ 2, జనవరి 1942 } బై ఆర్డర్

డిఫెన్స్ ఎగ్జిబిషన్ ట్రైను

మొదటిదినపు కార్యక్రమము

ఉదయము

11. 30 బ్యాండు

12. 00 మధ్యాహ్నము ప్రారంభోపన్యాసము- నవాబ్ ఖుస్రూజంగ్ బహదూర్, సైనిక శాఖామంత్రి

12-10నుండి 1. 30 రంగముపై ప్రదర్శనము

1. 00 నుండి 2. 30 వరకు ప్రదర్శన డబ్బాలను అందరును చూచుటకై తెరువబడును.

సాయంకాలము

2. 30 నుండి ప్రదర్శనపు డబ్బాలు అందరును చూచుటకై తెరువబడును.

4. 30 నుండి 6 00 వరకు రంగముపై ప్రదర్శనము (రెండవమారు)

(ఈకాలమున కూడా ప్రదర్శనపుడబ్బాలు తెరచియే యుండును)

(చీకటిపడగనే సినిమా ప్రదర్శనము చూపబడును.)

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B. L.